క్లుప్తంగా

అన్నదానం



వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



కన్నాయిగూడెం: మండల పరిధిలోని ముప్పనపల్లి గ్రామంలో గురువారం ముప్పనపల్లి సహాయనిధి టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంపీపీ జనగం సమ్మక్క ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని యువతి యువకులు రక్తదానం చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ఉపయోగపడుతుందన్నారు. ఈ శిబిరంలో 36 మంది యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జనగం సమ్మక్క, సర్పంచ్ మౌనిక, వైద్యాధికారులు గిరిబాబు, అభినవ్, కన్నాయిగూడెం ఎస్సై సురేష్, అబ్బు సతీష్, వెంకటేష్, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

కొండా లక్ష్మణ్‌కు నివాళి



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పద్మశాలి వాడలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని గురువారం పద్మశాలి కుల బాంధవులు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి లొటపెటల రాజేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు నామని శంకర్, కందకట్ల రామూర్తి, గోవర్ధన్, కందకట్ల శశి, స్రవంతి, జ్యోతి, రష్మిక, సాలమ్మ, మాలత, ముత్తమ్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఏటూరునాగారం: మండలంలోని చిన్నబోయినపల్లికి చెందిన వనపర్తి సంజీవ భార్య దివ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు గురువారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మండల కేంద్రానికి చెందిన మోహన్‌రెడ్డి పార్టీలో చేరగా ఆయనకు పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు కండువ కప్పి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, వలియాబు, రఘు, ప్రదీప్‌రావు, రామకృష్ణ, రాజశేఖర్, పోచయ్య పాల్గొన్నారు.

బియ్యం అందజేత



పలిమెల: మండలంలోని ముకునూర్‌లోని ఎస్సీకాలనీకి చెందిన తిప్పనపల్లి కిష్టక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను గురువారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించి బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలం సత్తయ్య, ఉప సర్పంచ్ పాడెం సుధాకర్, మాజీ సర్పంచ్ ముత్తయ్య, బీఆర్ఎస్ నాయకులు సరేందర్, రాహుల్, రవీన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



చిట్యాల: మండల స్థాయిలో ఇటీవల ఎంపికైనా వాలీబాల్ టీమ్ విద్యార్థులకు గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొంక హరిబాబు దుస్తులు బహూకరించగా ఎస్సై జె.రమేష్, ఎంఈఓ రఘుపతి, సర్పంచ్ పూర్ణచందర్‌రావు చేతుల మీదుగా గురువారం పాఠశాల అవరణంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. క్రీడాకారులు క్రీడా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మహేష్, రాజు కుమార్, ఉపాధ్యాయులు బుర్ర సదయ్య, రాజమౌళి, సమ్మయ్య, క్రీడా కారులు పాల్గొన్నారు.

గట్టమ్మకు మంత్రుల పూజలు



ములుగు రూరల్: గట్టమ్మ తల్లికి మొక్కులు చెల్లిస్తున్న మంత్రులు

ములుగు రూరల్: మండలంలోని జాకారం పంచాయతీ పరిధి గట్టమ్మతల్లికి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం మేడారం మహా జాతరపై రివ్యూ సమావేశానికి వెళ్తున్న మంత్రులు ముందుగా గట్టమ్మతల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మంత్రులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, డీఆర్డీఓ నాగపద్మజా, ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, డీఏఓ గౌస్‌హైదర్, డీపీఓ వెంకయ్య, ఈఈ హేమలత, రెడ్కో చైర్మన్ యారువ సతీష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవిసుధీర్, జెడ్పీటీసీలు గై.రుద్రమదేవి, తుమ్మల హరిబాబు, ఇంచర్ల సర్పంచ్ మోరె రాజయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ ఆలయాలను నిర్మించాలి

ములుగు: రాష్ట్రంలోని గిరిజన లంబాడా జనాభా ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో సేవాలాల్ మహరాజ్ ఆలయాలను నిర్మించాలని సేవాలాల్ విద్యాసేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ శంకర్‌నాయక్ కోరారు. ఈ మేరకు గురువారం మేడారం మహాజాతర రివ్యూ సమావేశానికి హాజరైన మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి ఆలయాల నిర్మాణాలపై చర్చించారు. దీనిపై స్పందించిన మంత్రి సహకరిస్తానని తెలిపినట్లు శంకర్‌నాయక్ వివరించారు.

ముంపు ప్రాంతాల ప్రజలను ఆదుకోవాలని వినతి

ఏటూరునాగారం: మండల పరిధిలోని కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలు జూలై 27న జంపన్నవాగు ఉప్పొంగి వచ్చిన వరద బీభత్సానికి 8మంది ప్రాణాలు కోల్పోయారని, వందలాది ఇళ్లు నేల మట్టం అయ్యాయని కొండాయి సర్పంచ్ కాక వెంకటేశ్వర్లు గురువారం మేడారానికి వచ్చిన మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్‌కు వినతి పత్రాలను సమర్పించారు. వరదలకు కొండాయి బ్రిడ్జి కొట్టుకుపోయిందని, రవాణా మార్గంలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని వివరించారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ఎస్ఎస్‌తాడ్వాయి: ఏటూరునాగారం మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, ఆలయాన్ని ఎండోమెంట్‌లోకి చేర్చాలని ఆలయ చైర్మన్ మోడెం రమేష్ గురువారం మేడారంలో దేవదాయధర్మదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని అత్యంత పూరతనమైన దేవాలయం ఉందని, గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఎండోమెంట్‌లో కలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్‌బాబు, ప్రదీప్‌బాబు, మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్, తాడూరి రఘు, సదానందం, అర్చకులు నాగేశ్వర్‌రావుశర్మ, అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎస్ఎస్ తాడ్వాయి: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చేప పిల్లల పంపిణీ



వాజేడు: చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ



వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెం, సూరవీడు, ఆలుబాక, మరికాల, నూగూరు గ్రామ పంచాయతీలకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో చెప పిల్లలను జెడ్పీటీసీ పాయం రమణ చేతుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి బాబు, వెంకటాపురం మేజర్ పంచాయతీ సర్పంచ్ చిడెం యామిలి, కార్యదర్శి ప్రవీణ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

వాజేడు: మండలంలోని పలు చెరువుల్లో పెంచడానికి గురువారం సాయంత్రం ఎంపీడీఓ విజయ చేతుల మీదుగా చేప పిల్లలను పంపిణీ చేశారు. వాజేడు మండలానికి 2.09 లక్షల చేప పిల్లలు రాగా గ్రామ పంచాయతీల వారీగా పంపిణీ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



సమ్మె శిబిరం వద్ద మాట్లాడుతున్న శ్రీను

వెంకటాపురం(కె): అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాయలం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అన్నారు. ప్రసాద్, కట్ల నర్సింహచారి ఇరుప శ్రీను, అంగన్‌వాడీ నాయకులు మీనాకుమారి, అరుణకుమారి, కృష్ణకుమారి, సడాలు, భిక్షవతి ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ప్రజాప్రతినిధులు



ఆయిల్ బాల్స్ వేస్తున్న సిబ్బంది

వాజేడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ శ్యామల శారద, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని గురువారం మండల పరిధిలోని మొరుమూరు గ్రామ పంచాయతీలో నిర్వహించారు. గ్రామస్తులతో పాటు ఎంపీపీ, జెడ్పీటీసీ కలిసి చెత్తను ఎత్తడంతో పాటు పిచ్చి చెట్లను తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. అలాగే మొరుమూరు గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మురుగు నీటి గుంటల్లో ఆయిల్ బాల్స్ వేశారు.

సమ్మె నోటీస్ అందజేత



వెంకటాపురం(ఎం): వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

మంగపేట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం నుంచి మధ్యాహ్న భోజనం వంటలు బంద్ చేసి సమ్మె చేపడుతున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ బైరి వీరస్వామికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకురాలు పర్వీన్ మాట్లాడుతూ.. గౌరవవేతనం పేరుతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెడుతున్న కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.1000 చెల్లిస్తూ శ్రమను దోచుకుంటుందని విమర్శించారు. ప్రతినెలా సక్రమంగా బిల్లులు ఇవ్వక పోవడంతో వంటల నిర్వాహణకు కార్మికులు పొదుపు సంఘాల్లో చేసిన అప్పులకు వడ్డీకే సరిపోవడం లేదన్నారు. కూరగాయలు, కోడిగుడ్లు, కిరాణ సరుకులు తీసుకున్న కిరాణా షాపుల్లో అప్పులు కట్టలేకి దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయి బిల్లులు వెంటనే చెల్లించి, తమ డిమాండ్లను నెరవేర్చాలని పలుమార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేసినా ఏమాత్రం స్పందించలేదన్నారు. దీంతో వరకు నిరవధిక సమ్మే పోరాటం చేసేందుకు తమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేటి(శుక్రవారం) నుంచి చేపడుతున్నామన్నారు.

వినతిపత్రం అందజేత

వెంకటాపురం(ఎం): తమ సమస్యలు పరిష్కారించే వరకు నేటి(శుక్రవారం) నుంచి నిరవధిక సమ్మె చేస్తామని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం తహసీల్దార్ ఖాజా మోహినోద్దీన్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు జనగాం శోభ మాట్లాడుతూ.. ఐదు నెలలుగా వంట బిల్లులు రావడం లేదని, ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. దీంతో నిరవధిక సమ్మె చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పోచమ్మ, సరిత, సుజాత, లక్ష్మి, ప్రమీల, రమ, రాజేశ్వరి, కవిత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

కాచి చల్లార్చిన నీటినే తాగాలి



మంగపేట: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి నిఖిల్‌కుమార్



వెంకటాపురం(కె): వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి, సిబ్బంది

వెంకటాపురం(కె): వర్షాకాలం సీజన్‌లో ప్రజలు తాగు నీటిగా కాచి చల్లార్చిన నీటినే ఉపయోగించుకోవాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. గురువారం మండల పరిధిలోని మొర్రవానిగూడెం, బోదాపురం కొండాపురం, మరికాల గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించడంతో పాటు రక్త నమూనాలను సేకరించారు. అనంతరం గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

చింతకుంటలో వైద్యశిబిరం

మంగపేట: మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుటంలో బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కారం నిఖిల్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాఫిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న 52 మందిని గుర్తించి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ పీహెచ్‌సీకి వచ్చి పూర్తి స్థాయి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జనావాసాల్లో వర్షపు నీరు, మురుగు నీరు లేకుండా చూసుకోవాలన్నారు. దోమల ద్వారా జ్వరాల బారిన పడకుండా దోమతెరలు వినియోగించాలని, టైఫాయిడ్ జ్వరాలు రాకుండా కాచి వడపోసిన నీటిని మాత్రమే తాగాలని నిల్వ ఉన్న ఆహారాన్ని తీసుకోకుండా వేడి వేడి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, ఏఎన్ఎం సీత, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

‘సీపీఎంపై ఆరోపణలు సరికాదు’



మాట్లాడుతున్న గ్యానం వాసు

వాజేడు: సీపీఎంపై ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దబ్బకట్ల సుమన్ చేసిన ఆరోపణలు సరికాదని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు గ్యానం వాసు అన్నారు. గురువారం గుడిసెవాసులతో కలిసి మాట్లాడుతూ.. గిరిజన చట్టాలను పట్టించుకోకుండా గిరిజనేతరులకు సహకరిస్తున్నారని అనడం అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. కేవలం వాజేడు మండలంలోని నిరుపేదలైన గిరిజన, గిరిజనేతరులు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వ భూమిలో పొదలు తొలగిస్తుంటే ఈ కార్యక్రమంలో వెంకటాపురం(కె), ఏటూరునాగారం మండలాలకు చెందిన వారు వస్తున్నారని ఆరోపణ చేయడం సరికాదన్నారు. సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దావూద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, కృష్ణబాబు, దామోదర్, ముత్తయ్య తదితరులు ఉన్నారు.

భూమి పూజ

కాటారం: మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించనున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి గురువారం సర్పంచ్ దోమ రాహుల్‌రెడ్డి భూమి పూజ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురవుతుండటంతో నివారించడంలో భాగంగా సర్పంచ్, పాలకవర్గం సభ్యులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. అందుబాటులో ఉన్న గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకొని ప్రజల సౌకర్యార్థం షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ఆశవర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి



వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు

మంగపేట: ఆశవర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ.. ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు గురువారం చేపడుతున్నట్లు ముందస్తు సమాచారం మేరకు తహసీల్దార్‌కు 18 డిమాండ్లతో కూడిన వినతీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో 32 సంవత్సరాలు, మైదాన ప్రాంతంతో 18 ఏళ్లగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 28 వేల మంది ఆశవర్కర్లు పనిచేస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం రూ 18,000 ఫిక్సిడ్ వేతనం నిర్ణయించి ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్ల సంఘం నాయకులు ప్రభావతి, చంద్రకళ మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీల పరిధిలోని ఆశవర్కర్లు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

వెంకటాపురం(కె): మధ్యహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, కోడిగుడ్ల బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన వేతనాలు అసెంబ్లీలో ప్రకటించిన నాటి నుంచి ఇవ్వాలని అన్నారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నిలుపుదల చేయాలని అన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ నల్లెట్ల సృజన్ కుమార్‌కు అందజేశారు. సమ్మక్క, వెంకటలక్ష్మి, రాంబాబు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ఎస్‌బీఐ మేనేజర్ భిక్షపతి

ఏటూరునాగారం: సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని ఎస్‌బీఐ మేనేజర్ అజ్మీరా భిక్షపతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ఆర్‌బీఐ(విబిడీఎస్) ఎన్‌జీఓ సౌజన్యంతో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బీఐ మేనేజర్ హాజరై మాట్లాడారు. బ్యాంకింగ్ రంగంలో అనేక రకమైన సైబర్ నేరాలు జరుగుతున్నాయని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం కామర్స్ హెచ్‌ఓడీ చిన్న మాట్లాడుతూ.. విద్యార్థులు మెళకువలు పాటించి తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఉద్యోగ అవకాశాలు అనేకంగా ఉన్నాయని, వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాములు, డాక్టర్ ఎం. రవీందర్, ఐక్యూ కోఆర్డినేటర్ స్వామి, రమేష్ కుమార్, రేణుక, నవీన్, జ్యోతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

వాజేడు: మండలం పరిధిలోని మొరుమూరుకు రూ.5 లక్షలు, బిజినేపల్లికి రూ.5 లక్షలు నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీంతో ఎంపీపీ శ్యామల శారద, జెడ్పీటీసీ తల్లడి పుష్పలత కొబ్బరికాయలు కొట్టి గురువారం పనులు ప్రారభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్తమ పంచాయతీగా మొరుమూరు గ్రామ పంచయతీ ఎంపికవ్వడం హర్షనీయమన్నారు. ఈ నిధులు ప్రధాన మంత్రి ఆదర్శ్ ఆవాస్ గ్రామీణ యోజన పథకంలో భాగంగా మంజూరైనట్లు సర్పంచ్ పూసం నరేష్ తెలిపారు. గ్రామ పంచాయతీలో ఈ పథకం కింద రూ.1.64 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని అందులో ఇప్పుడు రూ.40 లక్షలు వచ్చినట్లు చెప్పారు. మిగతా డబ్బులు విడుదల చేస్తే గ్రామ పంచాయతీని సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోటేశ్వరావు, కార్య దర్శి నరేష్ తదితరులున్నారు.

ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి

చిట్యాల: నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని జూకల్ గ్రామంలోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ, అర్హులకు లైసెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా వారు హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వారి రక్షణే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నామని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు. యువతి, యువకులు ఉచిత డ్రైవింగ్ శిక్షణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.